# 2

## మూల వాక్యము: లూకా 22:14-20

# ప్రభువు రాత్రి భోజనపు అర్థము (2)

యేసు మానవుడుగా రక్తమాంసములు గలవాడై లోకములో ప్రవేశించెను, మరియు 3½ సంవత్సరములు తను వ్యక్తిగత సేవ చేశాడు. ఆయన బాధనొందెను, సిలువవేసి చంపబడ్డాడు, సమాధి చేయబడ్డాడు, శరీరముతో మూడవ దినమున లేపబడెను. తర్వాత పరమునకు వెళ్ళెను, యిప్పుడు పరలోకమును మరియు భూలోకమును ఏలుచున్నాడు (మత్తయి 28:18; ఎఫెసీయులకు 1:20–23; 1 పేతురు 3:22). తర్వాత యుగాంతమందు రెండవ రాకడ గొప్ప సంఘటన అవుతుంది (యోహాను 14:3; 1 కొరింథీయులు 15:22–27). క్రైస్తవులు ప్రభువు రాత్రి భోజనము ద్వారా, యేసును గూర్చిన ఈ గొప్ప సత్యములను జ్ఞాపకము చేసుకొనుట మరియు ఆయన తిరిగి వచ్చు వరకు ఆయన మరణమును ప్రకటిస్తున్నారు.

క్రైస్తవులు ప్రభువు రాత్రి భోజనమును గురించి ఈ క్రింది కీలకమైన ఆలోచనలను కల్గియుంటారు:

- యేసును మరియు ఆయన మరణమును జ్ఞాపకము చేయుట.
- యేసు మనకు ఏమైయున్నాడో దానిమీద ధ్యానించుట.
- ఆత్మ సంబంధముగా ఆయనతో అన్యోన్యత కల్గియుండుట.
- ఆయన కొరకు దేవునికి కృతజ్ఞత తెలుపుట.
- దేవుని కుమారునిగా, మెస్సీయాగా ఆయనను గౌరవించుట.
- ఆయనకు ప్రభువుగా క్రీస్తుగా గౌరవము చూపుట.
- గొప్ప సమర్పణకు ప్రేరణ కల్గియుండుట.
- ఒకే శరీరముగా క్రైస్తవులతో సహవాసము కల్గియుండుట.
- ఆయన శరీరము రక్తములో ఆత్మ సంబంధముగా పాలుపొందుట.
- క్రొత్త నిబంధన అంగీకారము మరియు గుర్తింపును బహిరంగపరచుట.
- ఆయన వాక్యం ప్రకారము మనము జీవించుటకు తిరిగి సమర్పించుకొనుట.
- ఆయన వచ్చువరకు ఆయన జీవితము మరియు మరణ పునరుత్థానమును ప్రచురించుట.
- ఆత్మీయ బలము మరియు పునః జీవాధారమును పొందుట.

నేడు, యేసు అనుచరులు, ఆయన ఆత్మీయ ఉనికికి జ్ఞాపకముగా ఆయన తిరిగివచ్చు వరకు ప్రభువు రాత్రి భోజనము ద్వారా ఆయనతో అన్యోన్యత కల్గియుంటారు (1 కొరింథీయులకు 11:26). భౌతిక పదార్థమును భుజించుట ద్వార ఆయన ఒకసారి భౌతికముగా నివసించెనని జ్ఞాపకము చేయును. ఆయన కనబడకపోయినప్పటికి ఆయన మనలో ఉన్నాడనడానికి అవి చిహ్నాలు, భౌతికసంబంధమైన జ్ఞాపకాలు మరియు ఆయన ఆత్మీయ ఉనికి మనతో ఉన్నదని

ఆనందింపజేస్తాయి. "ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను" (మత్తయి 18:20). యుగ సమాప్తి వరకు ఆయన తన అనుచరులతో ఉంటానని వాగ్దానము చేసియున్నాడు (మత్తయి 28:20).

ఈ సత్యాలను ఆలోచించుటలో, "జ్ఞాపకము" అనేది మనలో సాధారణముగా ఉపయోగించే దానికంటె ఎక్కువ అర్థమివ్వవచ్చును.

## మనము క్రీస్తులో అన్యోన్యతను కనుగొంటాము

ప్రభువు రాత్రి భోజనములో యేసుతో మనము అన్యోన్యత లేదా సహవాసము పొందుతాము (1 కొరింథీయులకు 10:16). యేసు మన సహవాసపు అవసరత గల ఒంటరివాడు కాడు; ఆయన ప్రేమచేత, ఆయన సృజించిన వారితో అన్యోన్యతను కోరుకుంటాడు. దేవుడు ఆయనతో నడచిన హనోకును దేవుడు తనతో తీసుకొని వెళ్ళినప్పుడు (ఆదికాండము 5:24; హెబ్రీయులకు 11:5), మరియు విధేయుడైన ఏలియా ప్రవక్తను ఆయనతో ఉండుటకు తీసుకెళ్ళినప్పుడు ఈ అన్యోన్యత కన్పిస్తుంది (2 రాజులు 2:11). "ఆయన మనయందు నివసింపజేసిన ఆత్మ మత్సరపడునంతగా అపేక్షించునా ..." అని యాకోబు వ్రాశాడు (యాకోబు 4:5; NRSV). యేసు మన సహవాసమును కోరుతున్నాడు (ప్రకటన 3:20), కాని మనము ఆయన సహవాసపు అవసరత కల్గినవారమైయున్నాము. ప్రభువు రాత్రి భోజనము అనునది ఆయనతో సంబంధ బాంధవ్యాలు కలుగుటకు ఆయన కల్పించిన మార్గంలో ఒకటి.

మా తాతగారు చనిపోయేముందు, ఆయన చాలా ఏళ్ళు తనదగ్గర ఉంచుకున్న చిన్న పాకెట్ చాకును నాకిచ్చాడు. ఆ చాకును తీసిన ప్రతిసారి, నేను తాత గారిని జ్ఞాపకము చేసుకుంటాను. ఆయన చాలా ఏండ్ల క్రితం చనిపోయినప్పటికి, మేము కలసి గడిపిన క్షణాలను జ్ఞాపకములోనికి తెచ్చుకుంటాను. అదే విధముగా రొట్టె మరియు గిన్నె, యేసు లోకములో తెలియజేసిన వాక్యపు క్షణాలను పునరావృతము చేసికొనుటకు, మనము ఆయన భౌతికముగా ఈ లోకమునకు వచ్చి ప్రేమ చేత మన పాపముల కొరకు చనిపోయిన ఆ క్షణాలను జ్ఞాపకముచేసికొనుటకు సహాయపడును.

ప్రభువు రాత్రి భోజనము ఆయన ఆత్మ సంబంధపు ఉనికి యొక్క భౌతిక గుర్తుకు నిదర్శనమై ఆయనతో అన్యోన్యత కల్గియుండుటకు సహాయపడును (యోహాను 20:29). ఇది మనకు వెలుగులో నడుచుకొను భాగము, తండ్రితో, కుమారునితో, మరియు మన క్రైస్తవ సహోదర సహోదరీలతో మనము సహవాసము కల్గియుండే ఒక జీవన విధానమై ఉంటుంది (1 కొరింథీయులకు 1:9; 1 యోహాను 1:6, 7).

మన కొరకు యేసు తన శరీరమును రక్తమును అర్పించుటలో ఆయన గొప్ప లక్షణములను మనము చూస్తాము. ఆయన ప్రేమ, జాలి, సేవాతత్వమును ధ్యానించుటకు ప్రభువు రాత్రి భోజనము మనకు సహాయపడుతుంది. "తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువాని కంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు" (యోహాను 15:13).

రొట్టె మరియు ద్రాక్షారసము యేసు యొక్క భూలోక జీవితమును జ్ఞాపకము చేసేవని ప్రారంభ రచయితలు గుర్తించారు. ఆయన లోకనివాసం, ఆయన బలి, ఆయన మరణమును తెలుపు చారిత్రకతను లక్షముంచుటకు రొట్టె, ద్రాక్షరస చిహ్నాలు వారికి సహాయపడెను. వారు

అక్షరార్థముగా వాటిని యేసు రక్తం మరియు శరీరంగా మార్పుచెందాయని ఎంచక అవి ఆయనకు ప్రతినిధిత్వం వహిస్తాయని చూచారు.

## క్రైస్తవ సహవాసమును మనము అనుభవిస్తాము

ప్రభువు రాత్రి భోజనములో క్రైస్తవులు యేసును గుర్తుకు తెచ్చుకోవడం వలన ఆత్మ సంబంధముగా ఆయనతో ఆ క్షణములను పంచుకుంటాము; యేసుతో అన్యోన్యత కల్గియుండు నప్పుడు మనము ఆయన శరీరమైన సంఘముతో సహవాసము చేస్తాము.

> కావున ఈ రెండు స్తంభాల మధ్య పురాతన ప్రభువు రాత్రి భోజనము ఆకర్షించబడింది, ఆత్మ సంబంధమైన క్రీస్తు ప్రసన్నత మరియు ఆ ప్రసన్నతయందు సహవాసము కలిగినవారు … … సిలువ వేయబడిన తమ యజమానుని శరీరమును, రక్తమును తిని త్రాగినందున కాక పునురుత్థానుడైన క్రీస్తు నిజముగా వారి మధ్య ఉన్న ప్రసన్నతయందు సహవాస భోజనమువలన ఆది క్రైస్తవుల ఆనందం ప్రత్యక్షమైనది …[1]

తోటి క్రైస్తవులతో కలిసి ప్రభువు రాత్రి భోజనము చేయుట ఒకరితోనొకరు అంగీకారము తెలుపుకుంటూ సాముహికముగా యేసుతో కలిసిన సహవాసం చేయడమవుతుంది. ఆయన ప్రజలు ఆయనతో సహవాసము ద్వారా ఆయనను ఆరాధించుట మరియు ఆయన అనుచరులు బల్లపై ఉన్నదానిని పంచుకొనుటను ఆయన కోరుకుంటాడు.

లవొదికయ సంఘము యొక్క ద్వారము వద్ద యేసు నిలువబడి తట్టుచున్న వర్ణన వారితో కలిసి భుజించుటకు సహవాసము చేయుటకు ఆయన వాంఛించుచున్నట్లు చూపుతుంది. ఆయన వారితో సహవాసము చేయుట మరియు అన్యోన్యత కలిగి వారితో కలిసి భుజించుటకు వాంఛించుచున్నాడు. దుఃఖకరముగా, వారు అయనను త్రోసివేశారు (ప్రకటన 3:14-20). ఆయనను జ్ఞాపకం చేసికోకుండ ఆయన బల్లయొద్ద తిని, త్రాగితే మనము కూడా ఆయనను బయటకు నెట్టి వేస్తున్నాము. ఆయన మనతో అన్యోన్యత కల్గియుండాలని కోరుతున్నాడు.

## మనము శరీరధారియైన వాక్యమనే యేసును ప్రకటిస్తున్నాము

ప్రభువు రాత్రి భోజనములో ఉపయోగించు భౌతిక పదార్థములు యేసు యొక్క మానవ జన్మను ప్రచురిస్తాయి, అది దేవుడు రక్తమాంసములలో పాలివాడాయెను అనునది (మత్తయి 1:23). ఆయన మానవ రూపము కల్గిన దయ్యమైయుండలేదు గాని దానికి బదులుగా కన్యయైన మరియకు పుట్టుట ద్వారా మానవులందరివలె అక్షరార్థముగా, భౌతికముగా ఆయన శరీరమందు నివాసము చేశాడు (హెబ్రీయులకు 2:14).

యేసు మానవ అనుభవాలను అర్థము చేసుకోగల్గినట్లు ఆయన రక్తమాంసములలో పాలివాడయ్యెను (హెబ్రీయులకు 4:15). ఆయన భుజించి, నిద్రించి, నడచి జంతువుపై ప్రయాణముచేసి, శిలువపై మేకులతో కొట్టబడ్డాడు. ఆయన శరీరము కడుగబడెను అత్తరుతో అభిషేకము చేయబడెను. మరియు సమాధి చేయుటకు చుట్టి సిద్ధము చేయబడెను. పునరుత్థానము తర్వాత కూడా ఆయన తాకబడెను.

భూమి మీద ఉన్నప్పుడు యేసు భౌతిక దేహమును కల్గియున్నాడని క్రొత్త నిబంధన స్పష్టముగా తెలుపుతుంది.

- యేసు, వాక్యము, శరీరధారియాయెను (యోహాను 1:14).
- ఆయన స్త్రీకి జన్మించెను (మత్తయి 1:18, 25).
- శరీరమును బట్టి ఆయన దావీదు సంతానముగా జన్మించెను (రోమీయులకు 1:3).
- ప్రతి విషయములో ఆయన భౌతికముగా మానవులవలె ఉండెను (ఫిలిప్పీయులకు 2:7, 8; హెబ్రీయులకు 2:17).
- అందరివలె యేసు కూడ రక్త మాంసములో పాలివాడాయెను గనుక ఆయన లోక పాపముల కొరకు మరణించ గలిగెను (హెబ్రీయులకు 2:14).
- పునరుత్థానము తర్వాత కూడా ఆయన అదే శరీరము మరియు ఎముకలు కల్గియుండెను (లూకా 24:39, 40).
- శరీరములో ఉన్న వ్యక్తివలె (మత్తయి 28:9; లూకా 24:39; యోహాను 20:17; 1 యోహాను 1:1) మేకులు కొట్టబడిన చేతులు మరియు బల్లెముతో పొడవబడిన ప్రక్కను కల్గియుండి మానవ హస్తములతో తాకబడెను (యోహాను 20:27).

యేసు పరలోకంనుండి భువికివచ్చి మానవ దేహంలో నివసించెనని (యోహాను 1:14). దీనిని కాదను వారు క్రీస్తు విరోధులౌతారు (2 యెహాను 7), అనగా ఆయనకు వ్యతిరేకముగా ఉంటారు. ప్రభువు రాత్రి భోజనములోని రొట్టె మరియు గిన్నె ఆయన మాంసయుక్తమైన శరీరము, రక్తమునకు ప్రతీక.

"ఇది నా శరీరము" (మత్తయి 26:26) అని చెప్పుటచే యేసు మానవుల కొరకు తనకు తానుగా బలి అయ్యెను. ఆయన మాంస పదార్థమే గాక, ఆయన సంపూర్ణ వ్యక్తిగా బలి అయ్యెనని ఆయన భావము.[2]

## మనము క్రొత్త నిబంధన క్రింద ఉన్నామని గుర్తిస్తాము

ఒక నిబంధన అనేది ఒక ఒడంబడిక (లేదా) ఒక ఒప్పందము. క్రొత్త నిబంధన మొదటి నిబంధన కంటె శ్రేష్ఠమైనది (హెబ్రీయులకు 8:6) మరియు మొదటి నిబంధన దేనిని చేయజాలకపోయెనో దానిని నూతన నిబంధన చేసెను (రోమీయులకు 8:3, 4; హెబ్రీయులకు 10:1–4). యేసు రక్తము ద్వారా క్షమాపణ (హెబ్రీయులకు 9:22) మరియు పరలోకమందు నిత్యజీవపు నిరీక్షణను క్రొత్త నిబంధన కలుగజేసెను (1 పేతురు 1:3, 4).

జంతు రక్తముతో అర్పించబడిన మొదటి నిబంధన యేసు రక్తము ద్వారా అర్పించబడిన క్రొత్త నిబంధనను ముందుగా సూచించెను (నిర్గమకాండము 24:5–8; హెబ్రీయులకు 9:18–20). యేసు రక్తము ద్వారా క్రొత్త నిబంధన స్థాపించబడెను (మత్తయి 26:28; మార్కు 14:24; లూకా 22:20; 1 కొరింథీయులకు 11:25). ఒకసారి సరిపడు బలి యేసు ద్వారా, పాపములు క్షమించబడి మరెన్నటికి గుర్తు చేసుకోకుండుటకు అర్పించబడెను (హెబ్రీయులకు 10:12, 14, 17).

దేవుడు పది ఆజ్ఞలతో పాటు మొదటి నిబంధనను ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి బయలుదేరి వచ్చిన తరువాత వారితో చేసెను (నిర్గమకాండము 34:27, 28; 1 రాజులు 8:9, 21). "ఇశ్రాయేలీయులారా, ఆయన మీకు వాటిని తెలియజేసెను [ద్వితీయోపదేశకాండము

4:1] మరియు మీరు చేయవలెనని ఆయన విధించిన నిబంధనను, అనగా పది ఆజ్ఞలను మీకు తెలియజేసి రెండు పలకలమీద వాటిని వ్రాసెను" (ద్వితీయోపదేశకాండము 4:13) మొదటి, పాత నిబంధన స్థానములో క్రొత్త నిబంధన స్థాపించబడెను (హెబ్రీయులకు 8:6–13; 10:9).

క్రైస్తవులు రెండవ, క్రొత్త నిబంధన క్రింద ఉన్నారు. మొదటి నిబంధన, పాత నిబంధన క్రింద లేరు. రెండవ దానిని స్థిరపరచుటకు మొదటి దానిని పక్కకు పెట్టెను. ప్రభువు రాత్రి భోజనము చేయుటలో, యేసు రక్తముచే ప్రతిష్ఠించబడిన క్రొత్త నిబంధన క్రింద మనము ఉన్నామనే సత్యానికి గుర్తింపునిస్తాము (మత్తయి 26:28).

## ఆత్మీయ బలమును మనము కనుగొంటాము

కొరింథీలోని క్రైస్తవులు కొందరు ఆత్మీయ బలహీనతను మరియు ప్రభువు రాత్రి భోజనముపట్ల సరియైన ఆలోచన కల్గియుండక "ప్రభువు శరీరమని వివేచింపక" యుండిరి (1 కొరింథీయులకు 11:29, 30). రొట్టె మరియు ద్రాక్షారసపు సహవాసమును ఎవరు అర్థం చేసుకుంటారో వారిని మాత్రమే ప్రభువు రాత్రి భోజనము దీవిస్తుంది.

రొట్టెను తినినప్పుడు పొందిన భౌతిక పుష్ఠి ప్రభువు రాత్రి భోజనపు రొట్టెలో పాలుపొందుట వలన పొందిన ఆత్మీయ బలముతో పోల్చవచ్చును. ఆహారమునుండి పొందిన భౌతిక బలము వలె మనము యేసు మీద ధ్యానముంచినప్పుడు ఆత్మీయ బలమును పొందగలము.

యేసు రక్తపు ప్రతినిధిగా, ద్రాక్షరసము ఆత్మీయ జీవమును నూతనముగా అనుగ్రహించును. ఆయన రక్తముతో సంబంధము ద్వారా మనము ఆత్మీయ దీవెనలు పొందగలము.

"నా శరీరము నిజమైన ఆహారమును నా రక్తము నిజమైన పానము" అని యేసు యోహాను 6:55లో చెప్పినప్పుడు ఆయన ప్రభువు రాత్రి భోజనమును గూర్చి మాట్లాడుట లేదు. అయినప్పటికి ఆయన మాటలు ప్రభువు రాత్రి భోజనమునకు అన్వయించబడుతాయి, ఎందుకనగా, మనము అయన శరీరమునకు మరియు రక్తమునకు గుర్తుగానున్నా దీనిలో పాలుపొందుటవలన ఆత్మీయ బలమును మరియు జీవమును పొందుదుము. శరీర సంబంధమైన సహజమైన ఆకలిని రొట్టె, పానీయము తీర్చనేరవు. బదులుగా, యేసు శరీరం మరియు రక్తము యొక్క భావమును జ్ఞాపకం చేయుటకు సహాయపడును మరియు అవి ఆత్మీయ పోషణను అనుగ్రహించును.

## సారాంశము

ప్రభువు రాత్రి భోజనము క్రొత్త నిబంధన చర్చినీయాంశమునకు రూపమిస్తుంది. అది యేసును ముందర ఉంచి మన కొరకు చనిపోయి మరియు పునరుత్థాన్థము తర్వాత పరలోక సింహాసనమునకు ఎక్కిపోయిన మన ప్రభువును రక్షకుడైన యేసు మీద లక్ష్యముంచుటకు ఒక అవకాశమును కల్పిస్తుంది. ప్రభువు రాత్రి భోజనము ద్వారా మనకు ఆత్మీయ జీవము, ఆయనతో అన్యోన్య సహవాసమును మరియు నిత్యజీవపు నిరీక్షణను పరలోకమందు ఆయనతో కూడ క్రొత్త నిబంధన వాగ్దానములను బట్టి కల్గుతాయి (హెబ్రీయులకు 8:6; 1 పేతురు 1:3, 4).

సూచనలు

[1]Oscar Cullmann, "The Breaking of Bread and the Resurrection Appearances," in Oscar Cullmann and F. J. Leenhardt, *Essays on the Lord's Supper,* trans. and ed. J. G. Davies (Cambridge: Lutterworth Press, 1958; reprint, Atlanta, Ga.: John Knox Press, 1975), 16. [2]Scott McCormick, Jr., *The Lord's Supper: A Biblical Interpretation* (Philadelphia:Westminster Press, 1966), 16.

---

## ప్రభువు రాత్రి భోజనపు భాష

క్రొత్త నిబంధన, విశేషమైన పదములను ప్రభువు రాత్రి భోజనమునకు ఉపయోగిస్తుంది. ప్రభువు రాత్రి భోజనము మొత్తము మీద వారములో మొదటి దినాన జరుగుతున్నట్లు మనకు తెలపబడుతున్నది.

*"మనము విరుచు రొట్టె"* (1 కొరింథీయులకు 10:16). "*Klao*" (విరుచు) అను క్రియ లేదా "*klasis*" (విరుచుట) నామ వాచక పదములు కొన్ని విషయములలో ప్రభువు రాత్రి భోజనమును తెలుపుతాయి (అపొస్తలుల కార్యములు 2:42; 20:7; 1 కొరింథీయులకు 10:16). ఈ విదమైన "విరుచుట" అక్షరార్థముగా రొట్టెను విరుచుట[1] మరియు సహజ భోజనముగా ఉపయోగించబడినది (అపొస్తలుల కార్యాములు 2:46). "రొట్టె విరుచుట" అను వాక్యభాగము ప్రభువు రాత్రి భోజనమును తెలుపుటకు ప్రారంభపు సంఘు సాహిత్యపు భాషలో ఉపయోగించబడినది.

"*పాలుపుచ్చుకొనుట*" (KJV). "*Koinonia*" అను పదమునకు "పాలుపొందుట" (NASB) లేదా "పాల్గొనుట" (NIV) అని అర్థము (1 కొరింథీయులకు 10:16). యేసు యొక్క శరీరము మరియు రక్తములో ఆత్మ సంబంధముగా పాల్గొనుట లేదా పాలుపొందుట అని వర్ణించబడుతుంది.

*"ప్రభువు బల్ల"* (1 కొరింథీయులకు 10:21). "ప్రభువు యొక్క" (*kuriou*) అను సంబందార్థమును తెలుపు నామ వాచకము కాదు గాని ప్రభువుకు చెందిన "బల్లగా" దీనిని మార్చుతుంది. ఆరాధన, బల్లమీద గుర్తులతో[2] భాగమైన ఆయన నమూనా ప్రకారము అని ఇది తెలియజెస్తుంది.

*"ప్రభువు రాత్రి భోజనము"* (1 కొరింథీయులకు 11:20). ప్రభువుకు చెందిన భోజనముగా దీని అర్థమును వ్యక్తపరిచారు. "ప్రభువు యొక్క" (*kuriakon*), అను పదము సంబందార్థమును తెలుపు నామ వాచకం కాదుగాని ప్రభువు రాత్రి భోజనమును మార్చు విశేషణము. "ప్రభువు దినము" (ప్రకటన 1:10) వలె ప్రభువును గౌరవించే ప్రభువు రాత్రి భోజనము, ప్రభువును గౌరవించే దినమైయున్నది.

కొందరు ప్రభువు రాత్రి భోజనము ఒక "సంస్కారము" పవిత్రమైన కృపగా లేదా దీవెనను దానిద్వారా తెచ్చే ఒక ఆచారమునకు తప్పు అర్థముగా దీనిని పిలుస్తారు. బాప్తిస్మము కూడ నీటిద్వార దీవెన తెచ్చు ఒక ఆచారముగా కొందరు భావిస్తారు. కాని దీనికి విరుద్ధముగా పవిత్రపరచుట యేసు రక్తము ద్వార మాత్రమే సాధ్యపడుతుంది (ప్రకటన 1:5) మరియు బాప్తిస్మము ప్రక్రియ జరుగుతున్నప్పుడు బాప్తిస్మము పొందునతడు హృదయములో ఆత్మను పాల్గొనచేయునదిగా బాప్తిస్మపు కార్యక్రమము అవుతుంది (రోమీయులకు 6:4-8, 17, 18). ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందేవారు ప్రత్యేక కృపను పొందే ఆచారముగా

చూడకూడదు గాని క్రీస్తుకు విధేయత చూపించే ఆలోచనయై యుండాలి.

"Eucharist," అను ఒక గ్రీకు పదమునకు తర్జుమా "కృతజ్ఞతలు" అని అర్థము. ప్రభువు రాత్రి భోజనపు రొట్టె, మరియు ద్రాక్షారసము ఇచ్చినందుకు కృతజ్ఞతలు అను ఈ పదమును తప్పుగా ఉపయోగించుటకు ప్రారంభించబడెను. ఒక వ్యాఖ్యానికుడు ఈలాగు చేప్పాడు, "ఆత్మీయ అర్థమునుండి కృతజ్ఞత తెలుపు పేరుగా మార్చబడి [*eucharistic*] ముఖ్య శీర్షికగా ప్రభువు రాత్రి భోజనమును[3] చెప్పాలని మనము మొదటిగా తెలుసుకోవాలి."

---

సూచనలు

[1]చూడు మత్తయి 14:19; 15:36; 26:26; మార్కు 8:6, 19; 14:22; లూకా 22:19; 24:30; అపొస్తలుల కార్యములు 20:11; 27:35; 1 కొరింథీయులకు 10:16; 11:24. [2]రొట్టె మరియు ద్రాక్షరసము క్రీస్తు శరీరమునకు మరియు రక్తమునకు "చిహ్నములుగా" ఉన్నాయి. [3]Charles Hebert, *The Lord's Supper: Uninspired Teaching,* vol. 1 (London: Seeley, Jackson and Halliday, 1879), 28.